క్లుప్తంగా

క్షేత్ర పరిశీలనతో వాస్తవాల అధ్యయనం



సాంకేతిక పార్కును సందర్శించిన విద్యార్థులు

మొయినాబాద్: విద్యార్థులు పరిశ్రమలను ప్రత్యేకంగా సందర్శించడం ద్వారా వాస్తవ పరిస్థితులు, అనుభవాలను తెలుసుకోవచ్చని అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో ఉన్న అరిస్టాటిల్ పీజీ కళాశాల విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా శుక్రవారం రాజేంద్రనగర్‌లోని ఎన్‌ఐఆర్‌డీ(నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్) గ్రామీణ సాంకేతిక పార్క్‌ను పరిశీలించారు. పార్కులోని వివిధ గ్రామీణ సాంకేతికతలతో పాటు పునరుత్పాదక ఇంధన వనరులు, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, గ్రామీణాభివృద్ధికి అనువైన పరిష్కారాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



యూనిఫాం అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు, నాయకులు

మొయినాబాద్‌రూరల్: విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంఈఓ మల్లయ్య, యూత్ కాంగ్రెస్ చేవెళ్ల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, పార్టీ ఫిషర్‌మెన్ జిల్లా చైర్మన్ మహేందర్‌ముదిరాజ్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాకారం ప్రాథమిక పాఠశాలలో వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమసముద్ర గ్రామానికి చెందిన గోపాల్‌నాయక్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబసభ్యులు యూనిఫాంలు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, పాఠశాల చైర్మన్ ప్రేమలత, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, రజిత, భగీరథ, శివయ్య, ప్రకాష్, అనసూయ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'వాస్తుశాస్త్రం' ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: పట్టణానికి చెందిన కొప్పుల మదన్ మోహన్‌రెడ్డి రచించిన 'వాస్తుశాస్త్రం' పుస్తకాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తు పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అనంతరం మదన్‌మోహన్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు చందు, హన్మంత్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష మళ్లీ నిర్వహించాలి

చేవెళ్లలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆందోళన



రోడ్డుపై ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు

చేవెళ్ల: హైకోర్టు తీర్పు మేరకు గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని బీఆర్‌ఎస్‌వీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, టీజీపీఎస్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టీజీపీఎస్సీ వైఫల్యం కారణంగా గ్రూప్–1 అభ్యర్థులు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. తెలుగు మీడియం విద్యార్థులకు పేపర్ మూల్యాంకనంలో అన్యాయం జరిగిందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం గ్రూప్–1 పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని, తప్పు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ధర్నా చేస్తున్న వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు సతీష్, రాఘవేందర్, రవికుమార్, పృథ్వీరాజ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

అంతా సిద్ధం

చేవెళ్ల డివిజన్‌లో 4 జెడ్పీటీసీ, 43 ఎంపీటీసీ స్థానాలు ఖరారు

- 1,51,804 మంది ఓటర్లు, 267 పోలింగ్ స్టేషన్‌లు
- ఓటరు తుది జాబితా విడుదల చేసిన అధికారులు
- ఎన్నికల నోటిఫికేషన్ కోసం ఆశావహుల నిరీక్షణ



చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయం

చేవెళ్ల: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటరు తుది జాబితా, పోలింగ్‌స్టేషన్‌ల గుర్తింపును ఇటీవల అధికారులు విడుదల చేశారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల ప్రక్రియ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు వడివడిగా చేస్తున్నారు. అందుకు సన్నద్ధంగా క్షేత్రస్థాయిలో అధికారులకు సూచనలు సైతం జారీ అయ్యాయి. చేవెళ్ల డివిజన్ పరిధిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను ఇటీవల అధికారులు విడుదల చేశారు. ఈ డివిజన్‌లో చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాలున్నాయి. ఇటీవల కొత్తగా చేవెళ్ల, మొయినాబాద్‌లు మున్సిపాలిటీలుగా ఏర్పాటు కావటంతో డివిజన్‌లో ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా తగ్గాయి. దీని ప్రకారం అధికారులు మండలాల వారీగా ప్రక్రియను సిద్ధం చేశారు.

తగ్గిన ఎంపీటీసీ స్థానాలు

చేవెళ్ల డివిజన్ పరిధిలో గతంలో 63 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ప్రస్తుతం 43కు తగ్గాయి. 4 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. పరిషత్ ఎన్నికలకు సంబంధించి డివిజన్‌లో మొత్తం 267 పోలింగ్ స్టేషన్‌లు, 1,51,804 మంది ఓటర్లుగా తుది జాబితా ప్రకటించారు. ఈ నెల 2వ తేదీనే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటరు తుది జాబితా, వార్డుల విభజన జాబితా ప్రకటించిన విషయం తెలిసిందే. డివిజన్‌లో పంచాయతీల సంఖ్య కూడా 132 నుంచి 109కు తగ్గింది. చేవెళ్లలో 25 పంచాయతీలు కాగా, మొయినాబాద్‌లో 19, షాబాద్‌లో 41, శంకర్‌పల్లిలో 24 చొప్పున పంచాయతీలున్నాయి. దీని ప్రకారం 946 వార్డులు, 946 పోలింగ్ స్టేషన్‌లుగా తుది జాబితాను సిద్ధం చేసి విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు మండలాల వారీగా పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన ప్రాథమిక కసరత్తు పూర్తయింది.

ఏర్పాట్లు పూర్తి



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పంచాయతీల వారీగా వార్డుల విభజన, ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్‌ల తుది జాబితా ఇది వరకే ప్రకటించాం. పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీ స్థానాలను, పోలింగ్ స్టేషన్‌లను, ఓటరు జాబితాను సైతం ఇటీవల విడుదల చేశాం. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నాం.

– హిమబిందు, ఎంపీడీఓ, చేవెళ్ల

చేవెళ్ల డివిజన్ ఓటరు తుది జాబితా వివరాలు

మండలం	ఎంపీటీసీలు	పోలింగ్‌స్టేషన్‌లు	ఓటర్లు	పురుషులు	స్త్రీలు	ఇతరులు
చేవెళ్ల	10	63	35,438	17,731	17,706	01
మొయినాబాద్	09	55	30,250	15,280	14,969	01
షాబాద్	15	88	48,318	24,208	24,108	02
శంకర్‌పల్లి	09	61	37,798	18,709	19,089	00
మొత్తం	43	267	1,51,804	75,928	75,872	04

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 19 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశారని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, బదిలీలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక నైపుణ్యతను అందిపుచ్చుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి మనిషికి తల్లి మొదటి గురువు అయితే, జీవితాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బోధన చేయాలన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనన్నారు. అనంతరం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ అపర్ణ, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు డేవిడ్‌రెడ్డి, కృష్ణ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రయోజకులు చేయాలి

శంకర్‌పల్లి: పాఠశాల దశలో ఉన్నప్పుడే విద్యార్థులను సరైన మార్గంలో నడిపించి, ప్రయోజకులను చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మహాలింగాపురం గ్రామంలోని ఓ గార్డెన్స్‌లో నిర్వహించిన గురు పూజోత్సవానికి ఆయన, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 50 మందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోవిందమ్మ, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ గోపాలకృష్ణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఘునందన్‌రెడ్డి, బాలరాజ్, అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్: నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు, నందిగామ మండలాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద రూ.24లక్షలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిందన్నారు. ఆపదలో ఉన్న వారికి ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీల సమస్యలు పరిష్కరించాలి

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య



ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చేవెళ్ల: బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్మాటి యాదయ్య డిమాండ్‌చేశారు. మండల కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం సమితి ఆధ్వర్యంలో సీపీఐ నాయకులతో కలిసి సీనియర్ అసిస్టెంట్ నవీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభాలో అధికంగా ఉన్న బీసీలకు సమానమైన, న్యాయమైన హక్కులు కల్పించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులకు ప్రతి గ్రామంలో జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ బంధు బిల్లును ఆమోదించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కేంద్రం, రాష్ట్రంలో నామినేట్ పోస్టులలో కూడా వెనుకబడిన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించానల్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద బీసీలకు, ఇతర వర్గాలకు రూ.10లక్షల అందించాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల పిల్లలకు న్యాయమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రామస్వామి, ప్రభులింగం, సత్తిరెడ్డి, సుధాకర్‌గౌడ్, మంజుల, వెంకటయ్య, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి వేతనాలివ్వండి

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న నర్సింహారెడ్డి, పంచాయతీ కార్మికులు

కొత్తూరు: గ్రామ పంచాయతీ సిబ్బందికి గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సిబ్బందికి వెంటనే వేతనాలు విడుదల చేయాలని ఎంపీఓ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసలే చాలీచాలని జీతాలతో పంచాయతీల్లో ఆయా విభాగాల్లో సిబ్బంది పనులు చేస్తున్నారన్నారు. దానికి తోడు ప్రభుత్వం వారికి నెలనెలా సక్రమంగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు వర్ణనాతీతం అయ్యాయన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య, తాగునీటి ఇతర పనులు చేసి వారికి సకాలంలో జీతాలు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు పలు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధానకార్యదర్శి శేఖర్‌రెడ్డి, సభ్యులు సురేష్, భిక్షపతి, దేవయ్య, చంద్రయ్య, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి ఆశయ సాధనకు కృషి



సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

షాద్‌నగర్: దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎన్.రాజు కోరారు. శుక్రవారం సీతారాం ఏచూరి మొదటి వర్ధంతిని షాద్‌నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాజు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి మద్రాస్‌లో తెలుగు కుటుంబంలో జన్మించారన్నారు. చిన్ననాటి నుంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ప్రముఖ వామపక్ష యోధుడిగా ఎదిగారన్నారు. ఎస్‌ఎఫ్ఐ విద్యార్థి నేతగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందన్నారు. పుట్టినప్పటి నుంచి మరణించే వరకు నిబద్ధత గల కమ్యూనిస్టుగా పని చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు చంద్రమౌళి, ఈశ్వర్‌నాయక్, పద్మారెడ్డి, రాజు, రాజశేఖర్, వెంకటేష్, వెంకటరమణ, మహ్మద్, బాబు, గంగారం పాల్గొన్నారు.

విద్యార్థుల బాధ్యత ఉపాధ్యాయులదే

ఆమనగల్లు: విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర కీలకమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొంటూ.. విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని సూచించారు. అనంతరం 30 మంది టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ పాండు, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, జోనల్ చైర్మన్ లింగయ్య, క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవరెడ్డి, జిల్లా చైర్మన్ యాదయ్య, హెచ్‌ఎం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో 'అమ్మ పేరుతో మొక్క'



మొక్క నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

షాబాద్: గ్రామాలన్నీ పచ్చదనంతో నిండాలని, వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటాలని మండలంలోని మన్‌మర్రి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మినిస్ట్రీ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏక్ పేడ్ మా కా నామ్(అమ్మ పేరుతో చెట్టు) కార్యక్రమంలో మొక్కలు నాటినట్లు చెప్పారు. మానవ అవసరాల కోసం చెట్లను నరికి వేయడంతో వర్షాలు తగ్గి వ్యవసాయ రంగం నుంచి వచ్చే ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. అందుకే ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు వెంకటమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు లక్ష్మి, శిరీష, చైతన్య, శ్యామలమ్మ, రవి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

తుర్కయంజాల్: సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని తెలంగాణ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ నెల 26న మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల పోస్టర్‌ను ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. పాత్రికేయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడుందన్నారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు సిలివేరు యాదగిరి, కార్యదర్శి పల్లాటి జగన్, సీనియర్ జర్నలిస్టులు కుమార్, వెంకటేశ్, క్రాంతి, శ్రీను, వెంకటేశ్ గౌడ్, కుమార్, లింగం, ఉపేందర్, కృష్ణ, మల్లేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సత్తయ్య తదితరులు

చెరువులు కబ్జా చేస్తే కఠిన చర్యలు



ఫెన్సింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్‌కుమార్

చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ

మొయినాబాద్: నాలాలు, చెరువులు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ హెచ్చరించారు. మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఎనికేపల్లి మాలకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన ఫెన్సింగ్‌ను ఇటీవల రెవెన్యూ అధికారులు తొలగించారు. శుక్రవారం మాలకుంట ఎఫ్‌టీఎల్ పరిధి, తొలగించిన ఫెన్సింగ్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెరువులు, నాలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాటిని రక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెరువులు, నాలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామన్నారు. మాలకుంట చెరువు శిఖం భూమి(ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ పరిధిని ఇరిగేషన్ అధికారులతో కలిసి సర్వే నిర్వహిస్తామన్నారు. అదే విధంగా చిలుకూరు, సురంగల్, తోలుకట్ట, కేతిరెడ్డిపల్లి అప్పారెడ్డిగూడ తదితర గ్రామాల్లో నాలాలు, చెరువుల సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని.. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారివెంట ఆర్ఐ రాజేష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వినూత్న పద్ధతులతో బోధన మేలు



షాద్‌నగర్‌రూరల్: నమూనాలు పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ తదితరులు

షాద్‌నగర్‌రూరల్: ఏదైనా సాధించాలనే కృషి, పట్టుదల ఉంటే విజయాలు వెన్నంటే ఉంటాయని ఎంపీడీఓ బన్సీలాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో బోధన అభ్యసన సామగ్రి(టీఎల్‌ఎం) మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఉన్నత విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి విద్యార్థి భవిష్యత్‌లో ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రసూల్, జయమ్మ, భాగ్యమ్మ, విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు పద్మనళిని, సునీత, రవికుమార్, రవి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి.సత్యం, వి.సత్యం, శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు: ఉపకరణాల గురించి వివరిస్తున్న ఉపాధ్యాయురాలు

కొత్తూరులో టీఎల్‌ఎం

కొత్తూరు: దృశ్య ప్రదర్శన, చిత్రాలతో బోధన ద్వారా విద్యార్థులకు చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుందని తహసీల్దార్ రవీందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ సైన్స్ మోడ్రన్ స్కూల్‌లో శుక్రవారం ఎంఈఓ అంగూర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీఎల్‌ఎం(టీచింగ్ లర్నింగ్ మెథడ్) మండలస్థాయి మేళాలో పాల్గొన్నారు. ఇందులో మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ప్రాథమిక, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు చేసిన బోధన ఉపకరణాలను ఆయన పరిశీలించారు. ఉపకరణాలు, చిత్రాలతో విద్యార్థులకు ఏ విధంగా పాఠ్యాంశాలు సులువుగా అర్థం అవుతాయే వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు దేవేందర్‌ముదిరాజ్, దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్, గోపాల్‌గౌడ్, పాఠశాల హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.